● మినీకథ

# హాంకాంగ్ కెమేరా



— ఇందిరా రంగారావు

కాలింగ్‌బెల్ మోగుతోంది నేను పని తొందరలో వున్నాను. చెయ్యి తుడ్చుకొని, తలుపు తెర్చి చూశాను. నా మనుమడు సంతోష్ ఒగరుస్తు, ముఖం అంత ఎఱ్ఱగ కందిపోగా, నిల్చుని ఉన్నాడు. "అమ్మమ్మ నీకు ఒక శుభవార్త చెప్తకో చూద్దాం" అన్నాడు. సంతోష్ ఎపుడు వాడి బిల్డింగు కాంపౌండ్‌గోడ దూకి, రోడ్డు దాటుకొని మళ్ళి మా కాంపౌండ్ గోడ దూకి, లిఫ్టు వున్న మెట్లమీంచి రావటం వాడికి చాలా థ్రిల్లింగుగ ఉంటుంది. అల్సిపోయి ఇక్కడికి రావటంతో, సోఫాలో పడిపోయాడు. కొంత అలసట తీరాక చూర్చున్నాడు.

వాన్ని చూస్తే, తలంత తడి తడిగ ఉండి, తలనించి చెమటనీళ్ళు బుగ్గల మీంచి జారుతూ అలసటగా కన్పించాడు. వాడి పక్కనే కూర్చుని, ఏమిటి కొంగుతో తల తుడుస్తూ "చెపురా నాన్నా ఏమిటో శుభవార్త అన్నావు" అని అన్నాను. "ముందుగ కళ్ళు గట్టిగ మూసుకో, తెరవకూడదు. నేనే చెప్తా తెరవాలని అప్పుడు తెరు". అన్నాడు. వాడి చేష్టలకి ఒక్కోసారి నేను చిన్నపిల్ల నయిపోతాను. "ఇపుడు నీ కళ్ళు బాగా తెరవచ్చు" అన్నాడు కళ్ళు మూసుకొన్నప్పుడు ఒక కార్డు నా చేతికి ఇచ్చాడు. అది తీర్చి చదివాను. మంచి మార్కులతో ఐదవ తరగతికి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. నా కళ్ళలో తడి, ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాను. వెంటనే వాడ్ని దగ్గరకు తీసుకొని, గట్టిగ ముద్దు పెట్టుకొన్నాను. వాడు చాలా సిగ్గుపడిపోయాడు. "ఉండరా స్వీటు తేని–అంటూ వంటగదివేపు వెళ్ళాను. "అమ్మమ్మ స్వీటు నాకు ఇష్టం కాదు కదా, కోక్ ఉంటే యివ్వు" అన్నాడు. వాడికోసం ఫ్రిజ్‌లో కోకు డబ్బాలు తెచ్చి పెట్టుకొంటాను. కోకుతాగి మా స్నేహితులు అందరికీ ఈ న్యూస్ యివ్వాలి"అని ఆగి, 'ఇంకోటి మర్చాను అమ్మమ్మ తాతజీకి ఇదంతా చెప్పి మంచి ప్రెజెంటు యివ్వాలి అని చెప్పాలి" అంటూ ఎలా వచ్చాడో అలాగే వెళ్ళిపోయాడు. సంతోష్ నా కూతురు ప్రియదర్శిని కొడుకు. వాళ్ళు మా పక్క బిల్డింగులోనే ఉంటారు. సంతోష్‌కు వేసవి సెలవులు ఇచ్చారు. వాడి మేనత్త సంధ్య, మధుమామ, పిల్లలు అక్షయేష్‌శుభ్ర, అంత చాలా సంవత్సరాలుగా హాంకాంగ్‌లో స్థిరపడ్డారు. మమ్మల్ని అందర్ని హాంకాంగ్ రమ్మని పిల్చారు.

వెంటనే ప్రయాణానికి అన్ని అమర్చుకొని, సంతోష్, నేను, హాంకాంగ్‌కి రవాణా అయ్యాము. హాంకాంగ్ చాలా అద్భుతమైన దేశం. మధు మామ, సంధ్య అత్త కల్సి మాకు హాంకాంగ్‌లో వున్న ముఖ్యమైన ప్రదేశాలన్ని చూపించారు. మా ఇద్దరి శలవులు చాలా త్వరితంగా, గడిచి పోయాయి. వెళ్ళే ముందురోజు నేను, మనుమడు కల్సి షాపింగ్‌కి వెళ్ళాము. సంతోష్‌కి ఫోటోగ్రఫీ అంటే తగని ఇష్టం చిన్నవాడని, ఇంకా పెద్దవాడయితే కాని కెమెరా విషయం తెలిదు అంటూ, ముట్టనీయరు. వాడు మమ్మల్ని ప్రెజెంటు యిమ్మని చెప్పటం గుర్తుకొచ్చింది. అందుకు కెమెరా కొని, కానుకగా ఇద్దామనే ఉద్దేశ్యంతో మేము ఇద్దరంక్పు కెమేరా లుంటే షాపుకి వెళ్ళాము. వాడు అర్థం చేసుకున్నాడు. వాడికి వచ్చిన కెమెరాను ఎంచుకొన్నాడు. దాని ఖరీదు 100 డాలర్లు. కెమెరాతో బాటు, ఫిల్ము కూడా ఉందని,వెంటనే డబ్బు చెల్లించి బయటకు వచ్చాము బయటకు రావటం తడవు, వాడికి వచ్చిన దృశ్యాలన్ని కెమేరాకి ఎక్కించాడు. ఇంటికి చేరాము. అక్కడ ఇంటి వారందర్ని, ఇంటి వస్తువుల్ని, పని పిల్లలతో సహా ఫోటోలు తీశాడు. ఇంటికి దగ్గర్లోనే ఫోటో స్టూడియో వుంది. నేను సంతోష్ కల్సి షాపు నడిపేది ఒక చైన అన్మాయి. ఆమెకు కెమేరా ఇచ్చి ఎదురు చూశాము. 'మీరు వెళ్ళవచ్చా, ఇంకో గంట తర్వాత వచ్చి ఫోటోలు తీసుకెళ్ళవచ్చు'అంది సంతోష్ కెమెరాను ఇమ్మని అడిగాడు. ఎందుకంటే ఇంకో రీలువేసి ఇంకొన్ని ఫోటోలు తీసే ఉద్దేశ్యంతో చైనా అన్మాయి సంతోష్ వీపు తట్టి, చిన్న చిరునవ్వుతో కెమేరా ఇవ్వటానికి వీలుకాదు. 'ఎందుకంటే ఇది డిస్‌పోజబుల్ కెమేరా' సంతోష్‌తో బాటు నేను ఎంతో నిరాశ చెందాము. మనదేశంలో డిస్‌పోజబుల్ సిరంజెస్ డిస్‌పోజబుల్ పెన్నులు, పేపరు ప్లేట్లు, పేపరు కప్పులు, వగైరా ఇలాంటివి మాత్రమే తెల్సు. డిస్‌పోజబుల్ కెమేరా మా ఇద్దరికి ఒక కొత్త అనుభవం. గంట తర్వాత షాపుకు వెళ్ళి ఫోటోలు తీసుకొన్నాము. 'చైనా అమ్మాయి హీ ఇస్ వెరీ వెరీ తేలెంటెడ్ బాయ్' అంది. సంతోష్ తీసిన ఫోటోలు అద్భుతంగా వచ్చాయి. 100 డాలర్లు వృధా అయ్యాయి అని మేమిద్దరము బాధపడిన మాట వాస్తవమే కాని ఫోటోలు చూసిన తర్వాత సంతోష్‌తో బాటు నాకు సంతోషమయ్యింది. గర్వంగ అనుభూతిని పొందాను, నా మనుమడు ముమ్మందు గొప్ప ఫోటోగ్రాఫరు కాగలడు అని తృప్తి తెప్పించింది. సంతోష్ భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ డిస్పోజబులే కెమేరా. ● O

---


'వేశ్యల నుండి మనమెంతో



నేర్చుకోవచ్చునా?

వచ్చేవారం చదవండి!!!'